క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి వినతి



నియోజకవర్గ పరిశీలకుడు పోకుల అశోక్‌కుమార్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

రొళ్ల: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు, ఇన్‌చార్జ్ పోకుల అశోక్‌కుమార్‌తో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తెలిపారు. మంగళవారం తిరుపతిలో వారిని కలిశామన్నారు. పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషిచేయాలని వారు సూచించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచులు సదాశివప్ప, చిన్నరంగప్ప, నరసింహప్ప, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు మోతీరాంనాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం పూజలు

రొద్దం: వర్షాలు బాగా కురవాలంటూ పొలమేరమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బొడ్రాయి వద్ద గ్రామ పెద్దలు ప్రత్యేక పూజల చేపట్టారు. అనంతరం ఆర్ కొట్టాల సమీపాన పొలమేరమ్మకు పూజలు చేశారు.

మల్బరీ షెడ్డు పరిశీలన



షెడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న జేడీ పద్మావతి

పెనుకొండ రూరల్: మండలంలోని వెంకటగిరిపాళ్యంలో రైతు వీర నారాయణరెడ్డి నూతనంగా నిర్మిస్తున్న మల్బరీ షెడ్లను మంగళవారం జేడీ పద్మావతి పరిశీలించారు. ఆమె వెంట సెరికల్చర్ ఏడీ రత్నం, సిబ్బంది ఉన్నారు.

చిన్నారి అదృశ్యంపై విచారణ

పెనుకొండ: పట్టణంలోని దర్గాపేటకు చెందిన చిన్నారి షఫియా అదృశ్యంపై పోలీసులు మంగళవారం పలువురిని విచారించారు. గత నెల 12న చిన్నారి అదృశ్యం కాగా ఆ రోజు స్థానిక బాబాయ్య దర్గాకు ఎవరెవరు వచ్చారు? ఏ వాహనంలో వచ్చారు? అన్న విషయాలను పోలీసులు సీసీ కెమెరాల్లో పరిశీలించారు. సంబంధిత వాహనాలకు సంబంధించి చిరునామా ఉన్న వారిని మంగళవారం స్టేషన్‌కు పిలిపించి విచారణ చేశారు. అయితే క్లూ దొరకలేదని పోలీసు వర్గాలు తెలిపాయి.

రికార్డుల పరిశీలన



అమరాపురంలో రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయ కార్యదర్శి రమ

మడకశిర/రొళ్ల/అమరాపురం: మడకశిర, రొళ్ల, అమరాపురం గ్రంథాలయాలను ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయం కార్యదర్శి రమ మంగళవారం తనిఖీ చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సెస్సు బకాయిలు వసూలు చేయాలన్నారు.

పదవీ కాలం పొడిగింపు

మడకశిర: మడకశిర మండలం గురపుకొండకు చెందిన ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కారుణ్య పదవీ కాలాన్ని ప్రభుత్వం మరో 6 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 17 వరకు తన పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌తో పాటు ఎమ్మెల్యే తిప్పేస్వామికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్

హిందూపురం: పట్టణంలోని లక్ష్మీపురంకు చెందిన తులసీ నరాల బలహీనత సమస్యతో బాధపడుతోంది. ఇందులో భాగంగానే వైద్యం కోసం ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ రూ.10 వేలు సహాయం అందించారు. మంగళవారం తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. అవసరమైతే వైద్యులతో మాట్లాడి మంచి వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.

జగన్ సీఎంగా ఉంటేనే పేదలకు భరోసా



గోరంట్ల: పాలసముద్రంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర నారాయణ



అమరాపురం: సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

- ఎమ్మెల్యేలు తిప్పేస్వామి, శంకరనారాయణ

అమరాపురం: 'పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తూ ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మళ్లీ సీఎంను చేసుకుందాం.. జగన్ సీఎంగా ఉంటేనే పేదలకు భరోసా' అని ఎమ్మెల్యే తిప్పేస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని అమరాపురం గ్రామ సచివాలయం 2 పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూనే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు ఉన్నాయని అయితే డ్రైనేజీ లేక పోవడంతో నీరంతా రోడ్లపైనే నిలిచిపోతున్నాయని, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు ప్రజలు విన్నవించారు. వెంటనే సంబంధిత అధికారులకు డ్రైనేజీ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 98 శాతం హామీలను అమలు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సచివాలయం అధికారులకు తెలిపి వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ డైరెక్టర్లు గగన, రాజేశ్వరి, వీరక్యాతరాయప్ప, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్.ఎంపీపీ క్రిష్ణమూర్తి, లలితమ్మ, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు చిక్కన్న, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ, సర్పంచులు గిరిజమ్మ, హనుమక్క, తిప్పేస్వామి, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు త్రిలోక్‌నాథ్, జేకే.మూర్తి, నారాయణ, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలసముద్రం ఎస్సీకాలనీలో సర్పంచ్ చిన్నగంగంప్ప, ఎంపీపీ ప్రమీల నేతృత్వంలో ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించడంతో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్న పథకాలు రుపొందించారన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి కుల,మత, రాజకీయలకు అతీంతగా నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలను పేదల ఇంటి ముంగిటకే తీసుకెళ్లారన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా సంక్షేమ లబ్ధి పొందని వారని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి లబ్ధి చేకూరుస్తున్నట్లు పేర్కొన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఫకృద్దీన్ సాహెబ్, జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ బాషా, గోరంట్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు నూర్‌మహమ్మద్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, గోవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఈశ్వరప్ప, శంకరనాయక్, నరసింహమూర్తి, సామలపల్లి రాము పాల్గొన్నారు.

అర్హులందరికీ ధ్రువపత్రాలు



అమరాపురంలో సర్టిఫికెట్ల కోసం బయోమెట్రిక్‌తో నమోదు చేసుకుంటున్న వలంటీర్ కల్లేష్

అమరాపురం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అమరాపురంలో కల్లేష్ అనే వలంటీర్ తన పరిధిలోని 62 కుటుంబాలు ఉన్నాయి. ఇందులో భాగంగానే ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష ద్వారా అందుతున్న 11 రకాల సేవలపై అవగాహన కల్పించారు. ఉచితంగా అందిస్తున్న ధ్రువపత్రాలను వివరించారు. 42 మందికిపైగా సర్టిఫికెట్ల కోసం లబ్ధిదారులతో దగ్గరుండి దరఖాస్తు చేయించారు. అర్హులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తుండటంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఏ సమాచారాన్నైనా సరే వెంటనే ప్రజలకు వివరిస్తూ సేవలందిస్తున్నారని చెబుతున్నారు.



వలంటీర్ సేవలు మరువలేం



వలంటీర్ కల్లేష్ చేస్తున్న సేవలను మరువలేము. మా ఇంటి దగ్గరకే వచ్చి జగనన్న సురక్ష కార్యక్రమంపై మాకు అవగాహన కల్పించారు. కావాల్సిన సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. నమోదు చేసుకున్న 3 రోజుల్లోనే ఉచితంగా గ్రామ సచివాలయం వద్ద తనకు సర్టిఫికెట్లు అందించారు. గతంలో ఎన్నో అవస్థలు పడి తీసుకోవాల్సిన ధ్రువపత్రాలు నేడు ఇళ్ల వద్దకే వచ్చి ఇస్తుండటం హర్షణీయం.

– అమర్నాథ్, అమరాపురం

పట్టు రైతులను ఆదుకోండి



ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జలకు వినతిపత్రమిస్తున్న రైతు సంఘం నాయకులు

హిందూపురం: 'ప్రకృతి వైపరీత్యాలు చైనాసిల్క్ దిగుమతిలాంటి అవంతరాలతో పట్టురైతులు తీవ్రంగా నష్టపోతున్నారు... పట్టు రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సహాకాలను కొనసాగిస్తూ అమలు పరచి ఆదుకోండి' అని ఏపీ పట్టు రైతు సంఘం నాయకులు ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు. ఈమేరకు మంగళవారం సీఎం క్యాంప్ ఆఫీసులో ఆయన్ను కలసి వినతిపత్రాన్ని అందించారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి పట్టుగూళ్ల రాయితీ విడుదల చేయించేలా కృషిచేస్తానని సజ్జల చెప్పారన్నారు. కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు వెంకటరామిరెడ్డి, జయరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల పరిశీలన



జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్‌బాబు

గోరంట్ల: మండల పరిధిలోని మల్లాపల్లి సమీపంలోని జగనన్న కాలనీని మంగళవారం సాయంత్రం జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లా ప్రత్యేక అధికారి చక్రధర్‌బాబు , జాయింట్ కలెక్టర్ చేతన్ సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్, తాగు నీరు తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో ముచ్చటించారు. అంతకు ముందు ప్రత్యేక అధికారి మండలపల్లి సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఫీవర్ సర్వే జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలించడంతో పాటు వైద్యాసిబ్బందితో ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు. అనంతరం సచివాలయంలో వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖలవారీగా ఉద్యోగులతో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి ఆర్‌డీఓ భాగ్యరేఖ, హౌసింగ్ పీడీ చంద్రమౌళి, తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ రఘునాథగుప్తా, సర్పంచ్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు

పావగడ: తాలూకా వ్యాప్తంగా 11 గ్రామ పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలకు మంగళవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. దొమ్మతమరి గ్రామ పంచాయతీ అధ్యక్షురాలిగా గుమ్మఘట్ట గంగమ్మ, ఉపాధ్యక్షురాలిగా దొమ్మతమరి రషీదా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రాజవంతి అధ్యక్షురాలిగా రాజప్ప, ఉపాధ్యక్షురాలిగా రాధమ్మ, బ్యాడనూరు అధ్యక్షురాలిగా ముత్యాలమ్మ, ఉపాధ్యక్షుడిగా దేవరాజ్, తిరుమణి అధ్యక్షుడిగా లోకేశ్, ఉపాధ్యక్షురాలు చందన ఎన్నికయ్యారు. బీకే హళ్లి అధ్యక్షురాలిగా అలివేలమ్మ, ఉపాధ్యక్షుడిగా శేషప్ప, మరిదాసనహళ్లి అధ్యక్షురాలు లలితమ్మ, ఉపాధ్యక్షురాలిగా సిద్ధగంగమ్మ, పోతగానహళ్లి అధ్యక్షురాలిగా అశ్విని, ఉపాధ్యక్షురాలిగా శైలజ, నలిగానహళ్లి అధ్యక్షుడిగా వెంకటేష్, ఉపాధ్యక్షురాలిగా దుగ్గమ్మ, వదనకల్లు అధ్యక్షుడిగా శ్రీరామప్ప, ఉపాధ్యక్షురాలిగా జయమ్మ, గుజ్జనడు అధ్యక్షురాలిగా ఉష, ఉపాధ్యక్షురాలిగా ఆదెమ్మ, మంగళవాడ అధ్యక్షుడిగా స్వారణ్ణ,ఉపాధ్యక్షురాలిగా అంజలి ఎన్నికయ్యారు.

చౌడేశ్వరికి ప్రత్యేక పూజలు



పెనుకొండ రూరల్: సోమందేపల్లి మండల కేంద్రంలో వెలసిన చౌడేశ్వరీ ఆలయంలో చౌడేశ్వరీదేవి జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీ యాగం, ప్రత్యేక హోమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

రొళ్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 2023–24విద్య సంవత్సరానికి సెమిస్టర్–2కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మంగళవారం సీఆర్పీల ద్వారా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. మొత్తం 65 పాఠశాలలు కలిపి 12 వేల పాఠ్య పుస్తకాలు సరఫర చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు, సీఆర్పీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేవిధంగా సీఆర్పీలు చర్యలు తీసుకోవాలన్నారు.

జోరుగా.. హుషారుగా



పరుగు పందెంలో పాల్గొన్న విద్యార్థులు

రొళ్ల: దొమ్మరహట్టి సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో మంగళవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో బాలికల రూరల్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు జరిగాయి. 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో ఆర్.లత, కె.ధర్షిణి, ఎం.హేమలత మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. 200 మీటర్లలో ఎల్.అర్చన, దివ్య, ఎస్.పూజ, అలాగే 400 మీటర్ల పరుగు పందెంలో అకీల, అక్షిత, మహాలక్ష్మీ మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. షాట్‌పుట్, లాంగ్‌జంప్, రిలే పోటీలను కూడా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఏటీఎల్ సుబ్బారావు, సీఓ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పెనుకొండ: సోమందేపల్లి మండల కేంద్రంలోని జగజ్జీవన్‌రాంనగర్‌లో 30 ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జయమ్మ అనే మహిళపై కేసు నమోదు చేశామన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పలువురు ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. ఇటీవల పలువురు ఉపాధ్యాయులు బదలీ అయ్యారు. ఈ నేపథ్యంలో హెచ్ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ చంద్రశేఖర్, నారాయణ స్వామి, చాంద్‌బాషా, ప్రసాద్, షమియా, అంజనేయులు తదితరులు సన్మానం అందుకున్న వారిలో ఉన్నారు.

భార్యపై దాడి

రొద్దం: మండల పరిధిలోని చెరుకూరుకు చెందిన భాగ్యమ్మపై ఆమె భర్త క్రిష్టప్ప మంగళవారం అట్టతో తలపై మోదాడని ఎస్ఐ నాగస్వామి తెలిపారు. తీవ్రంగా గాయపడిన భాగ్యమ్మను పెనుకొండ ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. భార్య ఫిర్యాదు మేరకు భర్తపై కేసు నమోదు చేశామన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

గోరంట్ల: మండల పరిధిలోని కరావులపల్లికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.వెంకటరెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్నఎమ్మెల్యే శంకరనారాయణ మంగళవారం కరావులపల్లికి వెళ్లి వెంకటరెడ్డిని పరామర్శించారు.

వ్యాధులపై అవగాహన అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

హిందూపురం: మానవాళికి ప్రమాదకరమైన శత్రువు దోమలని, వాటిని నియంత్రించేందుకు ప్రజలు చైతన్యవంతులు కావాలని సబ్‌డివిజన్ మలేరియా అధికారి శివప్ప, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వన్నప్ప తెలిపారు. డెంగీ నియంత్రణ మాసోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సమావేశం నిర్వహించి ర్యాలీ చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలు దోమల కాటు వల్లనే జరుగుతున్నాయని దోమల నియంత్రణలో ప్రభుత్వంతో పాటు ప్రజలు భాగస్వాములై రోగరహిత సమాజ నిర్మాణానికి సహకరించాలన్నారు. వ్యాధుల నియంత్రనపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. డీపీఎంఓ రమణ, సీఓలు ముస్తఫా, రమేష్, గంగాధర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

రొద్దం: మండల పరిధిలోని కందకూర్లపల్లి, చిన్న కోడిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ తెలిపారు.

అమరాపురం: మండల కేంద్రంలోని సచివాలయం– 2 పరిధిలోని వీరాపురంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు.

వలంటీర్లను గౌరవించడం మాని విమర్శలా?

- హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక
- అన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్న 'జగనన్న సురక్ష ' క్యాంపులు



లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం/చిలమత్తూరు: వలంటీర్ వ్యవస్థను గౌరవించడం మాని విమర్శలు చేయడం సిగ్గుచేటని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చిలమత్తూరు మండలంలోని పలగలపల్లిలో సర్పంచ్ శంకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమన్వయకర్తగా నియమితులైన తర్వాత ఆమె తొలిసారి మండలంలో పర్యటించడంతో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అలాగే హిందూపురం మండలంలోని మిట్టమీదపల్లిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన దీపిక హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ వలంటీర్, సచివాలయ వ్యవస్థలు దేశానికే ఆదర్శమన్నారు. ఇప్పటివరకు 1.07 కోట్ల మందికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. సీఎం వైఎస్ జగన్ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని అనేక సంస్కరణలు తీసుకువచ్చి పేదల కష్టాలను తొలగించారన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, సర్పంచులు తిరుమలేష్, లక్ష్మీపతిరెడ్డి , మురళీ మోహన్, సౌభాగమ్మ, దేవరాజ్, ఆనంద్, శ్రీరాంరెడ్డి, జెసీఎస్‌కన్వీనర్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ రూరల్: మండలంలోని వెంకటగిరిపాళ్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1007 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసినట్లు ఎంపీడీఓ శంకరప్ప, తహసీల్దార్ స్వర్ణలత తెలిపారు.

అమరాపురం: మండలంలోని హలుకూరు సచివాలయం 2 పరిధిలోని ఉదుగూరు గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ మునిస్వామి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ఈరన్న , ఎంపీటీసీ జ్యోతి, సర్పంచ్ హనుమక్క తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: 'జగనన్న సురక్ష' పథకం కార్యక్రమం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చడానికి కృషి చేస్తామని ఎంపీపీ కవిత, ఎంపీడీఓ ఆజాద్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడ్డగుర్కి గ్రామ సచివాలయం ఆవరణలో సర్పంచ్ హరిక్రిష్ణ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

లేపాక్షి: మండలంలోని కోడిపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచ్ మంజునాథ్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి సూచించారు.

పరిగి: మండలంలోని హొన్నంపల్లిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దారు సౌజన్యలక్ష్మీ, ఎంపీడీఓ సరస్వతి, సర్పంచ్ మంజునాథ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో 2,128 సర్టిఫికెట్లను అందించినట్లు తెలిపారు.

రొద్దం: ప్రతి అర్హుడికీ సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారనాగేపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

అగళి: మండల పరిధిలోని హెచ్‌డీ హళ్లి గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్రకుమార్, సర్పంచ్ రామకృష్ణప్ప, పంచాయతీ కార్యదర్శి పాణ్డిరాజు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల పరిధిలోని సీసీ గిరి గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ రామారావు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభూషణం, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సర్పంచ్ యంజారేగౌడు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: అర్హత ఉండి ఇంకా సంక్షేమ పథకాలు అందని వారికి జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర యాద్ తెలిపారు. మంగళవారం ఆర్ అనంతపురం, హరేసముద్రం–01 గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు.